నేడు చెన్నూరు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-చెన్నూరు

స్థానిక ఎంపిడిఒ సభాభవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఆదివారం ఎపిపి చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు. సమావేశానికి కమలాపురం శాసన సభ సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి హాజరుకానున్నారని, మండల సమస్యలపై ఆయన ఆరా తీస్తారని పేర్కొన్నారు. మండల అధికారులు అందరూ కార్యక్రమానికి హాజరు కావాలని, గత సమావేశంలో ఎంపిటిసిలు, సర్పంచులు ఏవైతే ప్రజా సమస్యలు సభ దృష్టికి తీసుకువచ్చారో, అవి ఎంతవరకు కార్య రూపం దాల్చాయో, ఒకవేళ ఆపనులు చేపట్టకపోతే ఎందుకు చేపట్టలేదు, వంటి వాటిపై మండల అధికారులు సమగ్రమైన సమాచారంతో తప్పక హాజరుకావాలన్నారు.

లక్కెవరిదో?

- నేడు మద్యం దరఖాస్తులకు లక్కీడ్రా
- 139 దుకాణాల అర్హుల గుర్తింపు
- జడ్‌పిలో లక్కీడ్రా ఏర్పాట్లు పూర్తి
- 16 నుంచి దుకాణాలకు గ్రీన్‌సిగ్నల్?

జిల్లాలో మద్యం దరఖాస్తుదారుల లక్కెవరిదో తేలిపోనుంది. ఈమేరకు జిల్లా ఎక్సైజ్ అధికార యంత్రాంగం సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయ ఆవర ణంలో కలెక్టర్ అధ్యక్షతన లక్కీడ్రా పద్ధతిలో దుకాణాలను కట్టబెట్టనుంది. జిల్లాలోని 139 మద్యం దుకాణాలకు దరఖాస్తులు చేసిన 3,257 మందిలో ఉత్కంఠ నెలకొంది. ఒకవైపు లక్కీడ్రా టెన్షన్ ఉండగా, మరోవైపు జిల్లా రాజకీయ నాయ కత్వం సిం డికేట్ మంత్రాంగం దరఖాస్తుదారుల్లో గుబులు రేపుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో లక్కీడ్రా తగిలిన దరఖాస్తుదారులు ఎలాంటి ఒత్తిడులను ఎదుర్కోవాల్సి వస్తుందనో ననే ఆందోళన కనిపిస్తోంది.

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

జిల్లాలో ప్రయివేటు మద్యం దుకాణాల నిర్వహణకు ఒక్కరోజే మిగిలింది. జిల్లాలోని తొమ్మిది ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 139 మద్యం దుకాణాలను కేటాయిం చిన సంగతి తెలిసిందే. జిల్లాలోని మద్యం దుకాణాల్లో అత్యధికంగా కడప నగ రంలో 19 దుకాణాలు మినహా మిగిలిన వాటిని 35 మండలాలకు కేటాయిం చింది. ఈమేరకు ఈనెల ఒకటి నుంచి 11వ తేదీ వరకు 3,257 దరఖాస్తులను స్వీకరించింది. నూతన మద్యం పాలసీ గైడ్‌లైన్స్ అమల్లో భాగంగా సోమవారం మద్యం దుకాణాల కేటాయింపునకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందులోభాగంగా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో లక్కీ డ్రా ఏర్పాట్లు పూర్తి చేసింది.

టెన్షన్..టెన్షన్...

జిల్లాలోని టెన్షన్..టెన్షన్ వాతావరణం నెలకొంది. నూతన మద్యం పాలసీ అమల్లో భాగంగా 3,257 మంది దరఖాస్తుదారుల్లో ఎవరిని లక్కీడ్రా తగులుతుం దో అనే ఉత్కంఠ కనిపిస్తోంది. లక్కీ డ్రా తగిలిన దరఖాస్తుదారులపై జిల్లా రాజ కీయ నాయకత్వాలు తెరలేపిన సిండికేట్ మంత్రాంగం ఎవరిని కొంప ముంచుతుం దోననే ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే కడప అసెంబ్లీ పరిధిలో మొదట్లో సిం డికేట్ మంత్రాంగంపై పెద్దఎత్తున వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అనంతరం అన్ని అసెంబ్లీ పరిధిలోని ద్వితీయశ్రేణి కేడర్ రాజకీయ నాయకత్వాలపై ఒత్తిడి తేవడం తెలిసిందే.

16న ప్రయివేటు మద్యం షురూ!

జిల్లాలో ప్రయివేటు మద్యం దుకాణ కార్యకలాపాలకు రంగం సిద్ధ మైంది. ఈమేరకు జిల్లా ఎక్సైజ్ యంత్రాంగం జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణంలో కలె క్టర్ చేతుల మీదుగా లక్కీడ్రా పద్ధతిన కేటాయించనున్నారు. అనంతరం ఈనెల 16న జిల్లావ్యాప్తంగా 139 ప్రయివేటు మద్యం దుకాణాల నిర్వహణకు తెరలేవ నుంది.

పారదర్శక ఎన్నికలకు పెద్దపీట

- ఉమ్మడి జిల్లాల్లో 370 సంఘాలకు ఎన్నికలు
- జిల్లా ఎన్నికల కమిటీల ఆమోదమే ఆలస్యం
- తెలుగుగంగ ప్రాజెక్ట్స్ ఎస్ఇ డి.వెంకటరామయ్య

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో సాగునీటి సంఘాలకు పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తాం. ఇటీవల రాష్ట్ర నీటిపారుదలశాఖా మంత్రి 40 రోజుల్లోపు సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా కడప, అన్నమయ్య జిల్లాల ఎన్నికల కమిటీ ఆదేశాల అనంతరం ఎన్నికల నిర్వహణ కసరత్తు చేపడతాం. జిల్లాలోని ఆయా చెరువుల పరిధిలోని రైతుల సభ్యత్వాల నమోదు దగ్గర నుంచి పోలింగ్ దశల వరకు పకడ్బందీగా నిర్వహిస్తాం. ఎటువంటి అవాంఛనీయ, వివాదాస్పద సంఘటనలకు అవకాశం లేకుండా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతాం. సాగునీటి సంఘాల ఎన్నికల పట్ల ఆసక్తి కలిగిన రైతులను ప్రోత్సహించి, సాగునీటి పారుదల వ్యవస్థ ఆధునికీకరించడానికి కృషి చేస్తాం. ఫలితంగా రైతుల భాగస్వామ్యంతో చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొంటున్న తెలుగుగంగ ప్రాజెక్ట్స్ సూపరింటెండెంగ్ ఇంజినీర్, అన్నమయ్య జిల్లా డబ్ల్యుఆర్‌డి ఇంజినీర్ డి. వెంకటరామయ్యతో ముఖాముఖి...

ముఖా ముఖి..

సాగునీటి సంఘాల వివరాలు తెలపండి?

కడప జిల్లాలో 206, అన్నమయ్య జిల్లాలో 164 సాగునీటి సంఘాలు ఉన్నాయి. ఇటీవల రాష్ట్ర నీటి పారుదలశాఖా మంత్రి రాష్ట్రంలోని 40 రోజుల వ్యవధిలో సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్న నేపథ్యంలో సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించాం.

ఎన్నికల నిర్వహణకు ఏమైనా చర్యలు తీసుకున్నారా?

లేదు. జిల్లా ఎన్నికల కమిటీకి జివోతో కూడిన వివరాలను నివేదించడమైంది. ఉభయ జిల్లాల ఎన్నికల కమిటీ ఆదేశాల ఆధారంగా ముందుకెళ్తాం. తొమ్మిదేళ్ల కిందట ఎన్నికల సభ్యత్వం, 111 మంది ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల నియామకం వంటి అంశాలకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్నాం.

పారదర్శక ఎన్నికల నిర్వహణ సాధ్యమేనా!

పారదర్శక ఎన్నికల నిర్వహణకు పెద్దపీట వేస్తాం. సాధ్యమైన మేరకు ఎటువంటి వివాదాలు లేని ఎన్నికల నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తాం. గత ఎన్నికల ఫలితాలపై కొందరు కోర్టులను ఆశ్రయించిన నేపథ్య ంలో జాగ్రత్తలు తీసుకుంటాం.

టిజిపి ఆయకట్టు విస్తీర్ణమెంత?

బ్రహ్మంసాగర్ కింద 1.56 లక్షల విస్తీర్ణం ఉంది. ఇందులో 40 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం. మిగిలిన ఆయకట్టు ఎస్ ఆర్-1, ఎస్ఆర్-2 రిజర్వాయర్లు, ఎడమ, కుడి కాల్వల పరిధిలో ఉంది. ఇందులో జిబిసి, ఓబిసి కెనాల్ ప్రాంతాల్లో పెండింగ్ పనుల్ని పూర్తి చేయడంపై ఆధారపడి ఉంది.

టిజిపి నిల్వ సామర్థ్యం ఎంత?

17 టిఎంసిల నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ప్రస్తుతం 5.50 టిఎంసిలు నిల్వ ఉంది. కుందూ-పెన్నా ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తే ఆయకట్టు పూర్తి స్థాయిలో స్థిరీకరణకు అవకాశం ఉంటుంది.

కెనాల్ లీకేజీ గురించి చెప్పండి?

బ్రహ్మంసాగర్ కుడి, ఎడమ కాల్వల నుంచి నీరు లీకేజీ కొనసాగుతోంది. ఒక కెనాల్ గేజ్‌లకు మరమ్మతులకు గురికావడం, మరో కెనాల్‌లో డ్రమ్స్‌ల సర్దుబాటులో స్తబ్ధత కారణంగా లీకేజీ కొనసాగుతోంది. దీనిపై నాలుగుసార్లు టెండర్లు పిలిచాం. కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఇటీవల తాత్కాలికంగా ఎల్ఎస్‌పి కాంట్రాక్టర్‌తో కదిలించే ప్రక్రియ చేపట్టాం.

పెండింగ్ పనుల పురోగతి ఎలా ఉంది?

బ్రహ్మంసాగర్ కుడి, ఎడమ కాల్వల్లోని జిబిసి, ఓబిసి ప్రాంతా ల్లోని అక్కడక్కడా ఉన్న పెండింగ్ పనులు వేగవంతం చేశాం. ఇందులో భాగంగా ఓబిసి ప్రాంతాల్లోని పెండింగ్ పనుల్ని చేపట్టడానికి కాంట్రాక్టర్ ముందుకు రావడంతో పనులు పట్టాలకు ఎక్కించాం. జిబిసి కాంట్రాక్టర్ ముందుకెస్తే 50 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉంది. ఇందులోభాగంగా జిబిసి కింద 20 వేల ఎకరాలు, ఓబిసి కెనాల్ ప్రా ంతంలో 10 వేల ఎకరాలు వెరసి 30 వేల ఎకరాల ఆయకట్టు అందుబా టులోకి రానుంది.

లైనింగ్ పనుల పరిస్థితి ఏమిటి?

బ్రహ్మంసాగర్ కుడి కాల్వ 15 కిలోమీటర్లు, ఎడమ కాల్వ 58 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. రూ.9.7 కోట్లతో ఎడమ కాల్వ లైనింగ్ పనుల్లో 50 శాతం పురోగతి కొనసాగుతోంది. నాలుగు దఫాలుగా పిలి చిన టెండర్లలో జెకె కన్‌స్ట్రక్షన్ కంపెనీ కాంట్రాక్టును దక్కించుకుని పను లు చేపడుతోంది. రూ.10 కోట్లతో కుడి కాల్వ పనులు చేపట్టాల్సి ఉంది. 700 మీటర్ల అక్విడక్టు పనులు చేపడితే అట్లూరు మండల ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉంది.

లీకేజీ మరమ్మతు ఎంతవరకు వచ్చింది?

బ్రహ్మంసాగర్ లీకేజీ పనులకు రూ.57 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. లీకేజీ ప్రాంతాల్లో 36 ఫిల్లర్లను ఏర్పాటు చేయడమైంది. పోలవరం అథారిటీ నిపుణుల నుంచి అందే సూచనలు, సలహాలను బట్టి ముందుకు వెళతాం. దీంతోపాటు మరో 100 మీటర్లలో చెమ్మ తగిలిన ప్రాంతాన్నీ గుర్తించడమైంది. గ్రౌటింగ్ ప్రక్రియ సహాయంతో చెమ్మను అరి కట్టే ప్రయత్నాలు చేపట్టాల్సి ఉంది.

కుందూ-పెన్నా లిఫ్టు పనుల గురించి చెప్పండి?

కుందూ-పెన్నా ఎత్తిపోతల పనుల్లో స్తబ్ధత నెలకొంది. 56 ఎక రాల భూసేకరణ అనంతరం లిఫ్టు పనులను పూర్తి చేసిన అనంతరం ఎని మిది టిఎంసిలను ఎత్తిపోసే అవకాశం ఉంది.

బకాయిల చెల్లింపులో జాప్యం తగదు

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయిల చెల్లింపులో జాప్యం తగదని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎపి జెఎసి సెక్రెటరీ జనరల్ కె.ఎస్.ఎస్. ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం కడపలోని యుటిఎఫ్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిలను చెల్లించడంలో గత ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్ సొమ్ములను సైతం గత ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్ళించిందని ఆరోపించారు. ప్రావిడెంట్ ఫండ్ రుణాలతో పాటు, ఎపిజిఎల్ఐ రుణాలు, అంతిమ చెల్లింపులు, సరెండర్ లీవ్ బకాయిలు, డిఎ బకాయిలు, గత పిఆర్‌సి బకాయిలు చెల్లింపులకు నోచుకోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.22 వేల కోట్ల పైబడిన బకాయిలను ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు, తాము అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిలన్నింటిని వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలు గడిచినా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించలేదన్నారు. 2023 జులై 1 నుంచి 12వ పిఆర్‌సి అమలు చేయాల్సి ఉన్నప్పటికీ గత పాలకుల వైఖరి వల్ల అమలుకు నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం సైతం అమలుపట్ల చిత్తశుద్ధి కనపరచడం లేదని ఆరోపించారు. దసరా కనుకగా మధ్యంతర భృతినైనా ప్రకటిస్తారని ఆశగా ఎదురుచూసిన ఉద్యోగుల ఆశలపై రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు చల్లిందన్నారు. పెండింగ్ డిఎ లను సైతం విడుదల చేయకపోవడం తగదన్నారు. పిఆర్‌సి నూతన కమిషన్‌ను తక్షణం ఏర్పాటు చేయాలని, పిఆర్‌సి అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు విద్యాబోధనలో మెలుకువలను పెంపొందించేందుకు ఫౌండేషన్ లిటరసి న్యూమరసి వృత్యంతర శిక్షణలను ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందని, శిక్షణలను ఏ జిల్లాకు ఆ జిల్లాలోని నిర్వహించాలని కోరారు. ఉపాధ్యాయులకు ఇచ్చే శిక్షణలను వేసవి సెలవులలోనే ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు పలుమార్లు ప్రభుత్వాల దృష్టికి తెచ్చినా పెడచెవిన పెడుతున్నారన్నారు. విద్యా సంవత్సరం మధ్యలో శిక్షణల వల్ల పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకం కలుగుతుందన్నారు. ఆరోగ్య సమస్యలున్న వారిని, 55 ఏళ్లు దాటిన వారికి శిక్షణ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే కృషి చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, జిల్లా సహాధ్యక్షుడు వై.రవికుమార్, జిల్లా కార్యదర్శులు ఎ.శ్రీనివాసులు, డి.క్రిష్ణారెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.హరి ప్రసాద్, షేక్. జాబీర్, జిల్లా కార్యదర్శి పి.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కె.ఎస్.ఎస్. ప్రసాద్

'హజ్' అదనపు భారాన్ని ప్రభుత్వమే భరించాలి

ప్రజాశక్తి- కడప అర్బన్

2025 హజ్ యాత్రకు దరఖాస్తులు నమోదు కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రకటన ముగింపు సమయానికి ఆంధ్ర ప్రదేశ్ నుంచి దాదాపు2 వేల మంది దరఖాస్తు చేసినట్టు తెలుస్తుందని, విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్లాలంటే అదనపు భారం పడుతుందని, దీనిని కూటమి ప్రభుత్వం భరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ కోరారు. ఆదివారం వైవి స్ట్రీట్ లోని సలావుద్దీన్ జువెలర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న వారిలో అత్యధిక శాతం హైదరాబాద్, బెంగళూరు నుంచి వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నట్లు పేర్కొన్నారు. విజయవాడ నుంచి అతి తక్కువ మంది వెళ్లేందుకు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిసిందన్నారు. విజయవాడ నుంచి వెళ్లే యాత్రికులకు 2023లో రూ.80వేలు, 2024లో రూ.68 వేలు అదనపు భారం పడగా, ఈ రెండు సంవత్సరాలలో యాత్రికులపై పడిన భారాన్ని అప్పటి ప్రభుత్వమే బరాయించిందని చెప్పారు. 2025 హజ్ యాత్రకు అదనంగా ఎంత చెల్లించ వలసి ఉంటుందో తెలియకపోవడంతో హైదరాబాద్, బెంగళూరుల నుంచి వెళ్లడానికి ఆసక్తి చూపుతున్నట్టు తెలుస్తుందని చెప్పారు. ఈ సంవత్సరం దరఖాస్తు చేసుకున్న యాత్రికుల్లో ఐదు శాతం మంది విజయవాడ నుంచి వెళ్లేందుకు ఆసక్తిగా లేక పోవటానికి ప్రధాన కారణం గత ప్రభుత్వం మాదిరిగా ప్రస్తుత ప్రభుత్వం చెల్లిస్తుందో, లేదో అనే అనుమానం నెలకొందన్నారు. గత ప్రభుత్వం కంటే మెరుగ్గా హజ్ యాత్ర ఏర్పాట్లను చేసి, వారిపై పడుతున్న అదనపు భారాన్ని ప్రభుత్వమే బరాయించి, హజ్ యాత్ర ప్రయాణానికి సౌకర్యాలు కల్పించాలని కోరారు.



విలేకర్లతో మాట్లాడుతున్న సలావుద్దీన్

గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులు ప్రారంభం

రైతులకు అందని పూర్తిస్థాయి పరిహారం
మంజూరులో అధికారుల జాప్యం

సోమాపురం గ్రామం వద్ద ఏర్పాటు చేస్తున్న గ్రావెల్ రోడ్డు

ప్రజాశక్తి- చాపాడు

జిల్లాలో నూతనంగా నాలుగు లైన్ల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.అందులో భాగంగా చాపాడు మండల పరిధిలో పనులు ప్రారంభం అయ్యాయి. గత ఏడాది జిపిఎస్ విధానంలో సర్వే రాళ్ళు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మండల పరిధిలో భూసేకరణలో భాగంగా గుర్తులు ఏర్పాటు చేసి అధిక శాతం రైతులకు నష్టపరిహారం చెల్లించారు. కొంతమంది రైతులకు నష్టపరిహారం అందలేదు. వారు పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళిన ఉపయోగం లేదు. అలాంటి రైతుల వివరాలు సేకరించి పరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నామని ప్రకటిస్తున్నా మంజూరులో ఆలస్యమవుతోంది. అనంతపురం, బూడిదపాడు, కుచ్చు పాప, అల్లాడుపల్లె, సోమాపురం, పిచ్చపాడు రెవెన్యూ గ్రామాల పరిధిలో 350 ఎకరాల వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే నిర్మాణం కోసం వినియోగించనున్నట్లు తెలుస్తోంది. ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులోని అనంతపురం జిల్లా కోడికొండ వద్ద హైదరాబాద్ – బెంగళూరు 44వ జాతీయ రహదారి నుంచి చెన్నై కలకత్తా హైవేపైకి నూతనంగా నాలుగు లైన్ల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే నిర్మాణం చేపట్టేందుకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా చర్యలు తీసుకుంటుంది. పాత రోడ్డు కాకుండా పూర్తిగా నూతన నాలుగు లైన్ల రోడ్డు నిర్మించేందుకు చర్యలు చేపడుతుంది.అందుకోసం జిల్లాలో 125 కిలోమీటర్లు మేర రోడ్డు నిర్మించేందుకు 1100 హెక్టార్లు భూములను వినియోగించనుంది. 60 మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ రోడ్డు పూర్తయితే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు మన జిల్లా నుంచి సులభంగా ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. జిల్లాలో పులివెందుల, కమలాపురం, మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాలు గుండా ఈ రహదారి నిర్మించేందుకు డిపిఆర్ సిద్ధం చేశారు. ప్రస్తుతం నేషనల్ హైవే అథారిటీ సిబ్బంది మండల పరిధిలో రోడ్డు నిర్మించే ప్రాంతాలలో బ్రిడ్జిల నిర్మాణానికి ఫిల్టర్లు వేసి సర్వే కూడా పూర్తి చేశారు. చాలా రోజులపాటు పనులు ప్రారంభించకుండా వివిధ కారణాలతో ఆలస్యం చేశారు. ప్రస్తుతం జెసిబి ల ద్వారా పంట పొలాలను చదును చేసి గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం రోడ్డు పనులు వేగవంతం చేశారు. యర్రగుంట్ల నుంచి పోరుమామిళ్ళ వరకు మెగా సంస్థ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలుస్తున్నారు. అల్లాడుపల్లె వద్ద, సోమాపురం గ్రామాల వద్ద సిబ్బంది అందుబాటులో ఉండేందుకు క్యాంపులను సిద్ధం చేసి పనులు ప్రారంభించారు.

సిబ్బంది, సామగ్రి కోసం ఏర్పాటు చేసిన క్యాంపు కార్యాలయం

అమ్మవారి ఊరేగింపులో అపశృతి

విద్యుదాఘాతంతో ఒకరు మృతి
నలుగురికి గాయాలు, ఒక ఎద్దు మత్యువాత

ప్రజాశక్తి - కడప

దసరా ఉత్సవాల్లో భాగంగా పండుగ రోజు శనివారం అర్ధరాత్రి అపశృతి చోటు చేసుకుంది. విద్యుదాఘాతంతో ఒకరు మృతిచెందారు. మరో నలుగురికి గాయాలయ్యాయి. కడప నగరం బెల్లం బండి రోడ్డులో దుర్ఘటన చోటుచేసుకుంది. వివరాలు.. దసరా ఉత్సవాల్లో భాగంగా గడ్డి బజార్‌లోని బాలాజీ ఆలయంలోని అమ్మవారి ఊరేగింపు శనివారం రాత్రి ఎద్దుల బండిలో నిర్వహించారు. ఊరేగింపు గండిబెల్లం మండి రోడ్డు వద్దకు రాగానే తగ్గులో ఉన్న విద్యుత్ వైర్లను కర్రలతో పైకి లేపే ప్రయత్నం చేస్తున్న సమయంలో విద్యుత్ వైర్ ఎద్దుల బండికి తగులుకుంది. బండిపై ఉన్న ఐదుగురికి విద్యుత్‌షాక్ తగిలింది. ఈ ప్రమాదంలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న టూటౌన్ సిఐ నాగార్జున, ఎస్ఐ హుసేన్ సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడ్డ వారిని 108 సాయంతో చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తీసుకెళ్లారు. వారిలో పెండ్లిమర్రి మండలం ఎర్రమిగుట్ల గంగనపల్లికి చెందిన మేకల రామయ్య (48) చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందారు. ఆయన కూలీ పనులు చేసుకుని జీవనం సాగించేవారు. గాయపడిన వారిలో పుష్పగిరికి చెందిన వెంకట రమణ, శ్రీనివాసులు, బెల్లంమండికి చెందిన రంగరాజ్‌తోపాటు రెండున్నరేళ్ల బాలుడు ఫైజాన్ ఉన్నారు. రామయ్య మృతదేహాన్ని పోర్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. విద్యుదాఘాతంలో ఒక ఎద్దు కూడా మృతిచెంది. దీని విలువ సుమారు రూ.6 లక్షలు ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన వారిన రిమ్స్ ఆస్పత్రిలో డిప్యూటీ మాజీ సిఎం అంజాద్‌బాషా పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని, మృతిచెందిన వ్యక్తికి, గాయపడిన నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గాయపడిన ఫైజాన్, మృతిచెందిన రామయ్య

సమస్యలను పరిష్కరిస్తాం

ప్రజాశక్తి - కడప అర్బన్

టిడిపి నాయకులతో కలిసి ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి ఆదివారం దేవుని కడపలో పర్యటించారు. శ్మశానం వద్ద ఉన్న డ్రెయినేజీ వ్యవస్థ, రోడ్లు, కాలువలను పరిశీలించారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించారు. సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. కంప చెట్లు తొలగించి శ్మశాన వాటిక అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి తెప్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎద్దుల శంకర్, కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పాస్టర్లకు గౌరవ వేతనం విడుదల చేయాలి

ప్రజాశక్తి - కడప

పాస్టర్లకు గౌరవ వేతనం విడుదల చేయాలని పాస్టర్ న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి మహేష్, శాంతమ్మ కోరారు. ప్రపంచ పాస్టర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం కడప నగరం 48 డివిజన్ కృపా కాలనీలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేద పాస్టర్లను గుర్తించి రూ.5 వేల గౌరవ వేతనం ఇచ్చేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా పాస్టర్లకు త్వరగా విడుదల చేయాలని కోరారు. క్రిస్టియన్ మైనార్టీ నిధు లు, చర్చి నిర్మాణాలకు కాంపౌండ్ వాల్ మరమ్మతులకు నిధులు మంజూరు చేయా లని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. సూపర్ సిక్స్ లో పొందుపరిచిన పాస్టర్ల గౌరవ వేతనం అందించి ఆదుకోవాలని విన్నవిస్తున్నామన్నారు. కార్య క్రమం లో పి. రవితేజ, శాంతిరాజు, రోజా, సరళ, నరసయ్య, వెంకటేష్, అంజలి పాల్గొన్నారు.

శ్రీకృష్ణ డెంటల్ కేర్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని సిఎస్ఐ హైస్కూల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చసిన శ్రీకృష్ణ డెంటల్ కేర్ హాస్పిటల్ ప్రారంభమైంది. రిటైర్డ్ ప్రిన్సిపల్ బండారు రాజగోపాలయ్య మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ డెంటల్ కేర్ వైద్యశాల ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. డెంటల్ వైద్యులు డాక్టర్ బండారు బ్రిజేష్ కృష్ణ మాట్లాడుతూ పంటి నొప్పి సమస్యకు సులువైన పరిష్కారం లభిస్తుందని చెప్పారు. తాను స్థాయికి ఎదిగానంటే తల్లిదండ్రుల ఆశీర్వాదంతోనే అన్నారు. వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలువురు వైద్యులు డాక్టర్ బ్రిజేష్ కృష్ణకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్

పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పట్టణాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి కావడానికి అన్ని రకాల ప్రకృతి వనరులున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మనోహర్ తెలిపారు. స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యం పెరుగుతున్న ధరలతో, సామాన్య , పేద, మధ్య తరగతి ప్రజలు తగ్గుతున్న ఆదాయాలతో సతమతం అవుతున్నారన్నారు. ఎవరో కొద్దిమంది మాత్రమే ఉన్న కార్పొరేటర్లు మేలు చేస్తూ ప్రజలను ప్రభుత్వాలు ఇబ్బంది పెడుతోందని పేర్కొన్నారు. వైద్యం, విద్య ఖరీదైన సరుకులు అయ్యాయన్నారు. జమ్మలమడుగు ప్రాంతంలో అనేకమంది పేదవారు ఉన్నారని, ఎన్నో కష్టాలకు గురవుతున్నారని, చదువుకున్నటువంటి విద్యార్థులకు ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా మిగిలి ఉన్నారని తెలిపారు. జమ్మలమడుగు పట్టణాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి, విభజన చట్టం హామీలను అమలు చేయాలని తెలిపారు. జమ్మలమడుగు ప్రాంతంలో చుట్టూ గనులు, భూములు, పర్యాటక కేంద్రం నీటి వసతి, మైనింగ్ గనులు, ఇలా చెప్పుకుంటూ పోతే జమ్మలమడుగు పట్టణం అభివృద్ధికి అన్ని వనరులు ఈ ప్రాంతంలోనే ఉన్నాయని తెలిపారు. ఫ్యాక్షన్ అంటే జమ్మలమడుగు పట్టణం చెప్పుకోవడం కంటే అభివృద్ధికి కృషి జరగాలన్నారు. గండికోట ప్రాంతాన్ని ఎపి టూరిజం వేగవంతంగా అభివృద్ధి చేయాలన్నారు. పట్టణంలో మైనింగ్ ఇండస్ట్రియల్ ఏర్పాటు చేసి, ఈ ప్రాంతంలో కార్మిక వర్గానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టణంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేసి మైలవరం జమ్మలమడుగు పట్టణంలో మినీ టెక్స్‌టైల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఇవన్నీ చేస్తే జమ్మలమడుగు పట్టణం పారిశ్రామికంగా అభివృద్ధి చెంది ఉన్నత స్థాయికి చేరుతుందన్నారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి జి, ఏసుదాసు, సభ్యులు, విజయ్, వినయ్, రాజు పాల్గొన్నారు.

ఆహ్వానపత్రాలను అందజేస్తున్న వాల్మీకి సంఘ నాయకులు

వాల్మీకి విగ్రహావిష్కరణకు ఆహ్వానం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ఈ నెల 17న పులివెందుల పట్టణంలో అత్యంత వైభవంగా మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణకు పెద్ద ఎత్తున వాల్మీకిలు తరలిరావాలని జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు సాకే ఆదినారాయణ, పులివెందుల వాల్మీకి సంఘ నాయకులు రామాంజనేయులు, బాలుడు, నాగరాజు పిలుపునిచ్చారు. మండలంలోని సింహాద్రిపురం, అగ్రహారం, అంకాలమ్మ గూడూరు, కోర గుంటపల్లి గ్రామాలలో ఆదివారం వారు వాల్మీకి సభ్యులకు ఆహ్వానాలను అందించారు. పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బి.మఠంలో వైభవంగా శమీ దర్శనం

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండల కేంద్రంలో వెలసిన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం, జగన్మాత శ్రీ ఈశ్వరి మహాదేవి మఠాల్లో శమీ దర్శనం వైభవంగా ముగిసింది. దసరా ఉత్సవాలలో భాగంగా 10వ రోజు కనుల పండుగగా గ్రామోత్సవం, శమీ దర్శనం నిర్వహించారు. జగన్మాత శ్రీ ఈశ్వరిదేవి, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని ఊరేగింపుతో మఠం సెంటర్‌లోని జమ్మిచెట్టు వద్దకు స్వాములు చేరుకొని ప్రత్యేక పూజలు అందుకున్నారు. ఆయా కార్యక్రమాలను చూసేందుకు చుట్టుపక్క గ్రామస్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు.

నేటి నుంచి పల్లె పండుగ వారోత్సవాలు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సోమవారం నుండి పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఉపాధి హామీ పథకం ఎపిఒ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఉపాధి హామీ చట్టం ద్వారా మంజూరైన పనులను గ్రామాలలో ప్రారంభిస్తున్నామన్నారు. సోమవారం నాగులపల్లి, ఖాదర్‌పల్లి, పల్లవోలు.. 15న చాపాడు, అల్లాడుపల్లె, పెద్ద గురువులూరు.. 16న అయ్యవారిపల్లి, రాజువారి పేట, ఎన్ ఓబాయపల్లి.. 17న మడూరు, అన్నవరం, టిఓ పల్లి.. 18న విశ్వనాథపురం, సోమాపురం, సిద్ధారెడ్డిపలి.. 19న చియ్యపాడు, లక్ష్మీపేట, భద్రిపల్లి గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు. ఆయా గ్రామాలలో మంజూరైన పనులను ప్రారంభిస్తామని తెలిపారు.

పాత బస్టాండ్ సర్కిల్‌లో జ్యోతుల మహోత్సవం

ఘనంగా జ్యోతుల మహోత్సవం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగులో జ్యోతుల మహోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. దసరా పండుగను పురస్కరించుకుని కన్యకాపరమేస్వరి, అంబ భవాని, శ్రీ చౌడేశ్వరి స్వామి దేవాలయాలు భక్తులతో కిక్కిరిశాయి. పట్టణంలోని తొగట వీర క్షత్రియులు దసరా రోజున జ్యోతులను చేసి పట్టణంలోని పుర వీధులలో నాట్యమాడుతూ ప్రదర్శిస్తారు. ఆదివారం ఉదయం 8గంటలకు చౌడమ్మ దేవాలయం చేరుకున్నాయి.

తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను చూపుతున్న రైతు నాయకులు

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - మైదుకూరు(చాపాడు)

మైదుకూరు పట్టణ పరిధిలోని బద్వేల్ రోడ్డు 220కేవీ సబ్ స్టేషన్ ఎదురుగా సోద్దల కృష్ణయ్య పొలాల దగ్గర విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. తీగలు పూర్తి తక్కువ ఎత్తులో ఉండడంతో ట్రాక్టర్లతో సేద్యం చేసుకోవాలంటే చాలా కష్టంగా ఉందని రైతులు పేర్కొంటున్నారు. దీనిపై మైదుకూరు పట్టణ విద్యుత్ ఎఇ రామబద్రయ్యకు ఏడాది క్రితం వినతిపత్రమిచ్చినా, పరిష్కరించకపోవడం చాలా దారుణమని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఎవి రమణ పేర్కొన్నారు. సమస్య పరిష్కారం కాలేదని రైతులు తెలియ జేయడంతో రమణ మైదుకూరు పట్టణ రైతు సేవా సమితి కార్యదర్శి కె రామ్మోహన్‌తో కలిసి సమస్య ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. రమణ రైతులతో కలిసి మాట్లాడుతూ ఈనెల 16న సమస్య పరిష్కరించనందుకు నిరసనగా రైతు సేవా సమితి ఆధ్వర్యంలో మైదుకూరు విద్యుత్ కార్యాలయం దగ్గర ఆందోళన నిర్వహించాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో రైతులు సొద్దల కృష్ణయ్య, నాగయ్య, రమేష్ పాల్గొన్నారు.

చవ్వా వేదామణికి ఎంపీ నివాళులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ప్రమీలమ్మ తల్లి చవ్వా వేదామణి (86) ఆదివారం తెల్లవారు జామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆమె పార్థివదేశంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అంతకు మునుపు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతి నివాళులర్పించారు. పలువురు రాజకీయ నాయకులు నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

కలసిరాని ఖరీఫ్.. రబీపైనే రైతన్న చూపు

రబీ సాగు కోసం పొలాన్ని సిద్ధం చేస్తున్న రైతు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

కరువు మరోమారు జిల్లాను కబళించింది. ఖరీఫ్‌లో వర్షాధారం కింద సాగు చేసిన వేరుశనగ, కంది, మినుము, కొర్ర, పత్తి తదితర పంటలు నిలువునా ఎండిపోయాయి. పలు గ్రామాల్లో ఎండిన పంటలను రైతులు దున్నేస్తున్నారు. వ్యవసాయ బోర్లలో నీటి మట్టం వేగంగా పడిపోతుండడంతో వరి, ఉల్లి, చామంతి, తదితర పంటలు సాగు చేసిన రైతుల్లో ఆందోళన నెలకొంది. వరదలే కాదు.. కరువులు కూడా విపత్తేనని భావించని 'ఇదేం మంచి ప్రభుత్వ'మని రైతులు ప్రశ్నిస్తున్నారు. వర్షపు రోజుల సంఖ్య క్రమంగా తగ్గిపోతున్న జాబితాలో ఉమ్మడి కడప జిల్లా ఉండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రతి రెండేళ్లకోసారి కరువు జిల్లాను కబలిస్తోంది. అయిదేళ్ల కాలాన్ని పరిశీలిస్తే 2019-2023 మధ్య తీవ్ర కరువు పరిస్థితులు సంభవించాయి. ఈ ఏడు రుతుపవనాలు అనుకూలించి వర్షపాతం సగటుకు మించి నమోద వుతుందని ఇండియా మెట్రాలజికల్ డిపార్టుమెంటు తొలుత విడుదల చేసిన ప్రకటనతో జిల్లా రైతులు ఎంతో సంతోషించారు. జూన్‌లో ఊరించిన వర్షాలు ఆ తర్వాత వికటించడంతో రైతుల ఆశలు ఆవిరైపోయాయి. కరువు కారణంగా పంటలు ఎండిపోవడంతో మినుముపై ఎకరాకు రూ.20 వేలు, పత్తిపై రూ. 20వేలు, వేరుశనగపై రూ.25వేలు ఇలా పలు పంటలపై పెట్టిన పెట్టుబడి అంతా నష్టపోవడంతో రైతులు దిగాలు పడ్డారు. ఖరీఫ్‌లో 30,882.5 ఎకరాల్లో సాధారణ సాగు విస్తీర్ణం నమోదు కావాల్సి ఉంది కానీ 16,417.5 ఎకరాలు బీడుగా దర్శనమిస్తోంది. ఆగస్టులో సాధారణ వర్షపాతం తొమ్మిది మండలాలు మినహా 27 మండలాల్లో వర్షపాతలోటు నమోదైంది. సెప్టెంబరులో సాధారణ వర్షపాతం 74.7 మి.మీ.కిగాను ఇప్పటి వరకు 28.3 మి.మీ. మాత్రమే నమోదైంది. అంటే 62.1 శాతం వర్షపాత లోటు ఏర్పడింది. ఈనెలలో అన్ని మండలాల్లో వర్షపాత లోటు ఉండడంతో పైర్లు పూర్తిగా ఎండు ముఖం పట్టాయి. దీంతో రైతులు రబీ పంటల సాగుకు సమాయత్తమవు తున్నారు. జిల్లాకు సాధారణ సాగు విస్తీర్ణాన్ని నిర్ణయిస్తూ రాష్ట్ర గణాంక విభాగం జిల్లా అధికారులకు వివరాలు పంపింది. గత అయిదేళ్లుగా సాగైన పంటల వివరాలు తీసుకుని 2024-25 రబీలో సాధారణ సాగు విస్తీర్ణాన్ని నిర్ణయిస్తూ జిల్లాకు నివేదిక పంపారు. దీన్ని ఆధారం చేసుకుని జిల్లా వ్యవసాయశాఖ ఎరువులు ఎంత అవసరమనేది రాష్ట్ర ఉన్నతాధికారులకు ఇండెంట్ పెట్టింది. జిల్లా వ్యాప్తంగా 2024-25 రబీ కింద 3,57,030 ఎకరాల సాధారణ విస్తీర్ణాన్ని నిర్ణయిస్తూ రాష్ట్ర గణాంకశాఖ జిల్లాకు పంపింది. అన్ని రకాల పంటలు సాగు చేస్తారని అంచనా వేశారు. గతేడాది సాధారణ సాగు విస్తీర్ణం 3,72,050 ఎకరాలుకాగా, ప్రస్తుతం 15,020 ఎకరాలు తగ్గింది. మొత్తం ముతక ధాన్య పంటలు 30,502 ఎకరాలు, పప్పుధాన్యాలు 2,52,095 ఎకరాలు, నూనెగింజల పంటలు 39,525 ఎకరాలు, పొగాకు147.5 ఎకరాలు, పత్తి 6,565 ఎకరాలులో సాధారణ విస్తీర్ణం చేశారు. రబీలో సాగుచేసే పంటలకు అన్ని రకాల ఎరువులు కలుపుకొని 77,100 టన్నులు అవసరమని జిల్లా వ్యవసాయశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులకు ఇండెంట్ పెట్టింది. అక్టోబరు నుంచి మార్చి వరకు పంట కాలానికి ఎరువులు అవసరమని పేర్కొంది. ఆరునెలలకు గాను నెల వారీగా ఏ ఎరువు ఎంత అవసరమనేది నివేదిక పంపించింది. రబీ పంటల సాగుకు అవసరమయ్యే ప్రధాన విత్తనాలను ఎంత కావాలనేది నివేదిక పంపారు. మినుము 976 క్వింటాళ్లు, పెసర 328, కంది 15.5, బుడ్డశనగ 72,386, వేరుశనగ (కె-6) 1,800, నువ్వులు 70, కొర్ర 18, రాగి 4 క్వింటాళ్లు కావాలని వ్యవ సాయశాఖ ప్రభుత్వానికి నివేదించింది. మొత్తం 75,597.5 క్వింటాళ్లు అవసరం కానున్నాయి. పంటల సాగుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని. ఎరువులు, విత్తనాలు ఎంత అవసరమనేది నివేదిక పంపించాం. క్షేత్రస్థాయిలో పక్కా ప్రణాళికతో పంటల సాగుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్‌లో నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రయత్నించాలని కోరుతున్నారు. రబీ సాగు కోసం రైతులకు ఎరువులు, విత్తనాలు రాయితీ ఇచ్చి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా అధికారులు ప్రయత్నించి మేలు చేయాలని రైతులకు కోరుతున్నారు.

ఎండుతున్న పత్తి పంట

అంధులకు చూపునివ్వాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రపంచాన్ని చూడలేని అంధులకు చూపునివ్వాలని డాక్టర్ ఇసి సుగుణమ్మ సూచించారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ప్రమీలమ్మ తల్లి చవ్వా వేదామణి ఆదివారం తెల్లవారు జామున మరణించడంతో.. ఆమె కుమారులు విజయశేఖర్‌రెడ్డి, కోడలు సునీత, సులోచన, కుమార్తె ప్రమీలమ్మ, అల్లుడు వైఎస్ మనోహర్‌రెడ్డి నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారమిచ్చారు. టెక్నీషియన్ హరీష్‌తో కలిసి రాజు పట్టణంలోని మృతురాలి ఇంటికెళ్లి ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సుగుణమ్మ సమక్షంలో సుగుణమ్మ పార్థివదేహం నుంచి కార్నియాలను సేకరించి హైదరాబాద్ డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణమ్మ మాట్లాడుతూ అంధత్వంతో ఈ ప్రపంచాన్ని చూడలేని అంధులకు చూపునివ్వాలంటే నేత్రదానంతో మాత్రమే సాధ్యమన్నారు. మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానంతో అంధుల జీవితాల్లో వెలుగు ప్రసాదించే అవకాశం ఉందన్నారు. నేత్రదాన కార్యక్రమం ప్రతి కుటుంబం ఒక సంప్రదాయంగా అలవరచుకోవాలని ఆమె సూచించారు. అంధరహిత సమాజం కోసం ప్రోత్సాహించాలన్నారు. రాజు మాట్లాడుతూ కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన వెంటనే 99665 09364, 70932 04537కు సమాచారం ఇవ్వాలన్నారు. నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులకు, సన్నిహితులకు సేవాసమితి బృందం కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

నేత్రనిధి ప్రతినిధులకు కార్నియాలను అందిస్తున్న వేదామణి కుటుంబ సభ్యులు

ఆరోగ్య ఉప కేంద్రం.. నిరుపయోగం

రంగాపురం ఆరోగ్య ఉపకేంద్రం

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని లక్షలాది రూపాయలు వెచ్చించి అభివృద్ధికి పెద్దపీట వేస్తూ పెద్ద ఎత్తున ప్రభుత్వ భవనాలు నిర్మిస్తున్నా ఉపయోగం లేకుండా పోయింది. ప్రతి ఒక్కరికి ప్రాథమిక వైద్యం అందించాలన్న లక్ష్యంతో గతంలో గ్రామాలలో ఆరోగ్య ఉప కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ ఆరోగ్య ఉప కేంద్రాలు చాలా గ్రామాలలో నిరుపయోగంగా మారాయి. ఈ భవనాలను పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. కొన్నిచోట్ల భవనాలు బాగున్నా వినియోగించిన దాఖలాలు లేవు. కొన్ని గ్రామాలలో కొందరు వ్యక్తులు వాటిని సొంత అవసరాలకు వినియోగించుకుంటున్నారు కూడా. ప్రభుత్వ భవనాలు అన్యాక్రాంతానికి గురవుతున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రం ఇరుపయోగంగా ఉంది. ఈ భవనాల ముంగిట వ్యక్తులు కొందరు ట్రాక్టర్లు, ఆటోలను నిలుపుకుంటూ పార్కింగ్ ప్రదేశంగా మారుస్తున్నారు. ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఎవరూ పట్టించుకోవడంలేదని కొందరు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజాధనంతో ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలకు రక్షణ కల్పించాలని, అన్యాక్రాంతానికి గురి కాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆరోగ్య ఉప కేంద్ర భవనం వినియోగంలోకి వచ్చి ప్రజా అవసరాలకు ఉప యోగించాలని పలువురు కోరుతున్నారు.

ప్రొద్దుటూరులో కొండారెడ్డి రాజ్యాంగం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

భారతదేశం అంతా అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తోంటే.. ప్రొద్దుటూరులో మాత్రం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కుమారుడు నంద్యాల కొండారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని మున్సిపల్ వైస్‌చైర్మన్ బంగారు మునిరెడ్డి తీవ్రంగా విమర్శించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దసరా ఉత్సవాల్లో భాగంగా వారం క్రితం ప్రారంభమైన ఎగ్జిబిషన్‌లో నిబంధనల మేరకు పెద్దలకు రూ.25లు, పిల్లలకు రూ.15లు ప్రవేశ రుసుం వసూలు చేయాల్సి ఉండగా, ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అండతో కొండారెడ్డి అనుచరులు దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎగ్జిబిషన్ ప్రారంభించిన రోజు నుండి పెద్దలకు రూ.30లు, పిల్లలకు రూ.20లు వసూలు చేస్తున్నారని తెలిపారు. శనివారం నుండి రూ.100 ప్రవేశ రుసుం ఎగ్జిబిషన్ లోపల రూ.150 వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ గెజిట్‌ను ఆయన సమావేశంలో చూపించారు. ప్రొద్దుటూరు ప్రజలు పెద్దాయన వరదరాజులరెడ్డికి ఓట్లేసి గెలిపించిన పాపానికి దోపిడీకి గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఒక్కరోజే రూ.కోటి వసూలైందని ఆదివారం రూ.1.5కోట్లు వసూలవుతుందని అంచనా వేశారు. ఎగ్జిబిషన్ ముగిసే సమయానికి రూ.ఐదారు కోట్లు సునాయాసంగా టిడిపి నాయకులు వసూలు చేస్తారన్నారు. తాము అవినీతికి పాల్పడం అని వరదరాజులరెడ్డి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో, ఆర్‌టిఒ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో అక్కడి ఉద్యోగస్తులతో ప్రమాణాలు చేయించుకునే ముందు తను నీతిగా వ్యవహరించాలని, లేనిపక్షంలో దెయ్యాలు వేదాలు వల్లించినట్లు అవుతుందన్నారు. ఎగ్జిబిషన్ దోపిడీని మున్సిపల్ కమిషనర్‌కు శనివారం ఫోన్‌ద్వారా ఫిర్యాదు చేయగా.. ఈ విషయంలో తానేమీ చేయలేనని పైనుండి వచ్చే ఆదేశాలను పాటిండమే తన పని అన్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి పాలనలో రెండు పర్యాయాలు ప్రవేశరుసుం ఉచితంగా కల్పించామని గుర్తు చేశారు. ఈ నిలువు దోపిడీని కలెక్టర్, మున్సిపల్ ఆర్‌డికి, ఆర్‌డిఒకు ఫిర్యాదు చేశామన్నారు. తక్షణం మున్సిపల్ కమిషనర్ ఈ నిలువు దోపిడీని అడ్డుకట్ట వేయాలని లేనిపక్షంలో కోర్టును ఆశ్రయిస్తామని బంగారు మునిరెడ్డి తెలిపారు. సమావేశంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ గెజిట్‌ను చూపిస్తున్న బంగారు మునిరెడ్డి

అలుముకున్న ముళ్లపొదలు-పట్టని అధికారులు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

బ్రహ్మసాగర్ ప్రాజెక్టు కట్టపై ముళ్లపొదలు ఏపుగా పెరుగుతూ అల్లుకుపోయతున్నాయి. అవి పెద్దవి అవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడవంలేదు. ప్రాజెక్టు నిర్వహణ పనులను అధికారులు పూర్తిస్థాయిలో విస్మరించారు. లీకేజీ పనులు చేసిన మెగా సంస్థ కట్టపై ఉన్న తారు రోడ్డు పూర్తిస్థాయిలో డ్యామేజ్ అయింది. నెలలు గడుస్తున్నా ఇంతవరకు అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. బ్రహ్మంగారి దర్శనానికి వచ్చిన భక్తులు ప్రాజెక్టు చూసేందుకు ఆ రోడ్డుపై వెళ్లాలంటే నరకయాతన పడుతున్నారు. లక్షలు పోసి ఏర్పాటు చేసిన పార్కును సైతం వదిలేసిన పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు బ్రహ్మసాగర్ మరమత్తులపై ప్రత్యేకదృష్టి పెట్టాలని మండల ప్రజలు, పర్యాటకులు కోరుతున్నారు.

బ్రహ్మసాగర్ కట్టపై ఏపుగా పెరిగిన ముళ్ల పొదలు

ట్రిపుల్‌ఐటి అధ్యాపకుడికి ప్రతిభ అవార్డు

ప్రజాశక్తి - వేంపల్లె

విరూపాక్షి ప్రభాకర్

ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటిలో పనిచేస్తున్న విరూపాక్షి ప్రభాకర్ అనే అధ్యాపకుడు ఎపిజె అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డుకి ఎంపికయ్యారు. ట్రిపుల్‌ఐటిలో ఎనిమిదేళ్ల నుంచి కెమిస్ట్రీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విరూపాక్షి ప్రభాకర్ పనిచేస్తున్నారు. తన విధులను నిబద్ధతతో చేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించారు. ఈ నెల 20న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అవార్డు ప్రదానం ఉన్నట్లు విరూపాక్షి ప్రభాకర్ తెలిపారు. ఎపిజె అబ్దుల్ కలాం ప్రతిభ అవార్డు రావడం గర్వకారణంతోపాటు సంతోషంగా ఉందన్నారు. అవార్డు రావడంతో ట్రిపుల్‌ఐటి అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు లబ్ధి

కూటమి నాయకులు గుత్తి వెంకటకృష్ణారెడ్డి, గంగాదేవిపల్లె పసుపుల చిన్నరెడ్డి

ప్రజాశక్తి - ముద్దనూరు

గుత్తి వెంకటకృష్ణారెడ్డి, గంగాదేవిపల్లె పసుపుల చిన్నరెడ్డి

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఓబుళాపురం గ్రామ కూటమి నాయకులు గుత్తి వెంకటకృష్ణారెడ్డి, గంగా దేవిపల్లె నాయకులు పసుపుల చిన్నరెడ్డి తెలిపారు. ఆ మేరకు వారు 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి, టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బ రామిరెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. నియోజ క వర్గంలోని 6 మండలాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే, భూపేష్‌రెడ్డి అహర్నిశలు పాటు పడుతున్నారన్నారు. నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజాసేవకు అంకితమయ్యారన్నారు. మెగా జాబ్‌మేళా నిర్వ హించి నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. జమ్మల మడుగులో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ప్రత్యేక వైద్య నిపుణులతో నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేశారన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్



దసరా సందర్భంగా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. ఆదివారం స్థానిక శిల్పారామంలో యువరాజా డ్యాన్సింగ్ స్కూల్, యువకిషోర్ మాస్టర్ ఆధ్వర్యంలో కోలాటం, జాన పద, సినీ పాటలకు నృత్యాలు చేశారు. పాటకు తగ్గ అభినయం, హావభావాలతో ప్రేక్షకులను అలరించారు. డాక్టర్ వైఎస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో మాస్టర్ బి.రాజు, శ్రీరాజా కళా నిలయం చిన్నారుల జానపద, సినీ పాటలకు నృత్యం ప్రేక్షకులను అలరించింది. పరిపాలనాధికారి సుధాకర్ పాల్గొన్నారు.

శిల్పారామంలో సాంస్కృతిక సందడి

ప్రజాశక్తి - కడప అర్బన్

శిల్పారామంలో ఆదివారం సాంస్కృతిక సందడి నెలకొంది. శిల్పారామం సాంస్కృతిక వేదికపై విస్పా మూవీ ఆధ్వర్యంలో ఆర్కే డాన్స్ అకాడమీ కమలాపురం వారిచే నిర్వహించిన ప్రదర్శనలు ప్రజలను అబ్బుర పరిచాయి. డాన్స్‌తో ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమాన్ని శిల్పారామం ఎఒ శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు. దసరా పండుగ రోజు 15,000 మంది వీక్షకులు వచ్చినట్లు ఎఒ తెలిపారు. దసరా పండుగ పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలను జయప్రదం చేసిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పాస్పోర్ట్ పోయినది

కడప జిల్లా, బి కోడూరు మండలం, పెద్దలపల్లె గ్రామం, డోర్ నెంబర్ 2/6, దాసరి వసంత W/o దాసరి నరసింహులు సంబంధించిన పాస్పోర్ట్ No. R0730089 గల ఒరిజనల్ పాస్ పోర్ట్ జిరాక్స్ కొరకు బద్వేలు పట్టణానికి వెళ్తుండగా మార్గమధ్యలో పోయినది. ఎవరికైనా దొరికినచో 8008614583 మొబైల్ నెంబర్‌కు తెలుపగలరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు :: ప్రొద్దుటూరు

O.S No.98 / 2023

Andhra Pragathi Grameena Bank Rep.by its Branch Manager Modempalli Branch, Proddatur Town, Kadapa Dist.,

...Plaintiff

Vs

1. Prodduru Siddu, S/o. Chinna Hussain Dudakula, aged 32 years, Business R/o. D.No.23/55, Up Pullannagari Street, Proddatur Town & Mandal, YSR Kadapa Dist.,
2. Sana Tharunkanth S/o. Sreenivasulu, Hindu aged 29 years, R/o D.No.20/665, Modempalli, Proddatur Town & Mandal, YSR Kadapa Dist.,

...Defendants

దావాసమన్లు - ప్రతి వాదులకు

ఈ నెంబరు దావాను వాది, ప్రతివాదులపైన దావా మొత్తం రూ॥1,96,226/- రాకోరి పై కోర్టులో దావాదాఖలు చేసియున్నారు. ప్రతివాదులు అయిన మీరు పై కోర్టులో ఆక్షేపణలు ఉన్న యెడల 17.10.2024వ తేది పగలు ఉదయం 10:30 లకు హాజరు కావలెను. లేనంతట మీ పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది 17.10.2024.

// కోర్టు ఉత్తర్వు మేరకు //

పి.రామచంద్ర రెడ్డి, B.Com., B.L.,
అడ్వకేట్ ప్రొద్దుటూరు
సెల్: 9908548965